PJ NEWS
Power of Journalism
# పవర్ ఆఫ్ జర్నలిజం
/PJNEWS www.pjnewslive.com
కావలెను
ఆంధ్రా మరియు తెలంగాణా రాష్ట్రాలకు
కో ఆర్డినేటర్లు, స్టాఫ్ రిపోర్టర్లు,
మండల రిపోర్టర్లు, ఫ్రింగర్లు
కావలెను
93477 26601
Google Play
Circulated at : Hyderabad, Guntur, Vijayawada, Prakasam, Anantapur, Nellore, YSR Kadapa, Visakhapatnam, East & West Godavari Districts.
అమరావతి | ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | శుక్రవారం 11 ఆగస్టు 2023 | సంపుటి : 9 | సంచిక: 102 | పేజిలు : 4 | వెల : రూ. 2/-



## ఫ్లిప్ కార్ట్‌లో మరో జాతర...

పోటాపోటీగా ఫ్లిప్ కార్ట్, అమెజాన్ డిస్కౌంట్ సేల్స్
తాజాగా బిగ్ బచత్ ధమాల్ సేల్ ప్రకటించిన ఫ్లిప్ కార్ట్.. ఆగస్టు 11 నుంచి 13 వరకు విక్రయాలు
పలు మోడళ్ల స్మార్ట్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలపై భారీ డిస్కౌంట్లు
క్రెడిట్ కార్డులతో మరో 10 శాతం రాయితీ పొందే అవకాశం

2

# మా ఓపిక నశించింది

- చంద్రబాబు ఆగమన్నా ఆగేది లేదు!: నారా లోకేశ్
- ఇకపై మా అధినేత జోలికొస్తే యుద్ధమేనన్న లోకేశ్
- ముఖ్యమంత్రి వీధిరౌడీ కావడంవల్లే మారణహోమం అని ఆగ్రహం
- రిషాంత్ రెడ్డి లాంటి సైకోలను తమపై ఉసిగొల్పుతున్నారని వెల్లడి
- వైసీపీ నేతల మాటలు విని వేధించే పోలీసులను వదలబోమని వార్నింగ్
- ఉద్యోగాల నుంచి డిస్మిస్ చేసి, కటకటాల వెనక్కి పంపుతామని హెచ్చరిక
- వైసీపీ బాధితుల ముఖాముఖిలో నిప్పులు చెరిగిన లోకేశ్



పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, పల్నాడు

ముఖ్యమంత్రి వీధి రౌడీ కావడం వల్లే ఆయనను ఆదర్శంగా తీసుకొని వైసీపీ సైకోలు రెచ్చిపోతున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మండిపడ్డారు. 51 నెలల్లో 64 మంది టీడీపీ కార్యకర్తలను పొట్టనబెట్టుకున్నారని వెల్లడించారు. "వేలాది మందిపై తప్పుడు కేసులు బనాయించారు, ఇక మా ఓపిక నశించింది... చంద్రబాబు ఆగమన్నా ఆగేది లేదు" అంటూ లోకేశ్ నిప్పులు చెరిగారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు - మిగతా3లో

# పీఏసీఎస్‌లు బలోపేతం కావాలి




- సహకారశాఖ సమీక్షలో సీఎం జగన్
- ఆప్కాబ్‌లో గతంలో చూడని పురోగతి
- వారికి తక్కువ వడ్డీకే రుణాలు అందించాలి
- "గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండాలంటే రైతులు, మహిళల ఆర్థిక స్థితిగతులు బలంగా ఉండాలి
- పీఏసీఎస్‌లు, డీసీసీబీలు, డీసీఎంఎస్‌ల నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయాలి.
- వ్యవసాయ కార్యకలాపాలకు, మహిళల స్వయం ఉపాధి కార్యక్రమాలకు తక్కువ వడ్డీకే రుణలు అందించాలి

పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, అమరావతి

పీఏసీఎస్‌లు, డీసీసీబీలు, డీసీఎంఎస్‌ల బలోపేతం కావాలని సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, కేంద్ర సహకార బ్యాంకులపై సీఎం వైయస్.జగన్ సమీక్షించారు.వాటి నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం దిశగా, కృషి చేయాలన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండాలంటే రైతులు, మహిళల ఆర్థిక స్థితిగతులు బలంగా ఉండాలి. వ్యవసాయ కార్యకలాపాలకు, మహిళల స్వయం ఉపాధి కార్యక్రమాలకు తక్కువ వడ్డీకే రుణలు అందించాలి. తద్వారా వారిని చేయిపట్టుకుని నడిపించగలుగుతాం. ఈ లక్ష్యసాధనలో ఆప్కాబ్, జిల్లాకేంద్ర సహకార బ్యాంకులు, - మిగతా3లో



## అవిశ్వాస తీర్మానం శక్తి.. ప్రధానిని సభకు రప్పించింది

- అధిర్ రంజన్ చౌదరి వ్యాఖ్యలపై దుమారం
- అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభలో కొనసాగుతున్న చర్చ
- కేంద్రంపై అవిశ్వాసం పెట్టాలనే ఆలోచన తమకు లేదన్న అధిర్ రంజన్
- పార్లమెంటుకు మోదీ హాజరు కావాలని అడిగామని వెల్లడి
- అధిర్ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర అభ్యంతరం
- ప్రధాని అత్యున్నత అథారిటీ అని, అధిర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్

2



# నాశనం చేయడానికి ఒక్కడు వచ్చాడు

- జగన్... కేంద్రంతో నిన్ను ఓ ఆట ఆడించకపోతే చూడు!: పవన్ ఫైర్
- ఒక్కడు వచ్చాడు నాశనం చేయడానికి అంటూ సీఎం జగన్ పై ధ్వజం
- వైసీపీ నేతల అక్రమాల ఫైల్ ను కేంద్రానికి ఇస్తానని వెల్లడి
- అప్పుడేం జరుగుతుందో చూడండి అంటూ వార్నింగ్
- వాలంటీర్లకు ఓటీపీతో పనేంటి?: పవన్ కల్యాణ్
- వాలంటీర్ వ్యవస్థపై మరోసారి వ్యాఖ్యలు
- కొందరు వాలంటీర్లు అరాచకాలకు పాల్పడుతున్నారని మండిపాటు

పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, వైజాగ్

వైజాగ్ జగదాంబ సెంటర్ లో జనసేన పార్టీ నిర్వహించిన సభలో ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తనదైన శైలిలో ప్రసంగించారు. ఎంతోమంది మేధావులు ప్రజాస్వామ్య రక్షణ కోసం కష్టపడితే... ఒక్కడు వచ్చాడు నాశనం చేయడానికి అంటూ సీఎం జగన్ పై ధ్వజమెత్తారు. - మిగతా3లో



## ఆద్యంతం నష్టాల్లోనే..

- 307 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్
- ఆర్బీఐ మానిటరీ పాలసీ నిర్ణయాలతో నష్టపోయిన మార్కెట్లు
- 307 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్
- 89 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ

2

# యువత తోడుంటే ఏదైనా సాధ్యమే



- నా ఆలోచనా విధానం దద్దమ్మలకు అర్థం కాదు
- కొత్తూరు రోడ్ షోలో చంద్రబాబు
- సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై చంద్రబాబు యుద్ధభేరి
- యువత తోడుంటే ఏదైనా సాధ్యమేనని ఉద్ఘాటన
- డీజే సాంగ్ కు చేతులు ఊపుతూ యువతను ఉత్సాహపరిచిన వైనం
- ఏ ప్రాజెక్టుకు ఎంత ఖర్చు చేశారో చెప్పగలరా?
- వైసీపీ ప్రభుత్వానికి చంద్రబాబు సవాల్

పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, శ్రీకాకుళం

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా ఉత్తరాంధ్రలో పర్యటిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాలో కొత్తూరులో నిర్వహించిన రోడ్ షోలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, వైసీపీ పాలనలో ఎవరైనా ఆనందంగా ఉన్నారా? అని ప్రశ్నించారు. బాబాయ్ ని చంపేసి నారాసుర రక్తచరిత్ర అంటారు... - మిగతా3లో

## బీజేపీకి మిత్రపక్షం షాక్..

2






అవిశ్వాస తీర్మానానికి మద్దతు!
మిజోరాం ఎన్డీయే భాగస్వామి ఎంఎన్ఎఫ్ అనూహ్య నిర్ణయం
అవిశ్వాస తీర్మానానికి మద్దతిచ్చినప్పటికీ కాంగ్రెస్‌కు అనుకూలం, బీజేపీకి వ్యతిరేకం కాదని వెల్లడి
హింసను అదుపు చేయడంలో మణిపూర్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపణ

# సుందర హవాయి దీవుల్లో పెనువిషాదం

**కార్చిచ్చుకు గాలి తోడై నగరం బుగ్గి..**

**ప్రాణాల కోసం సముద్రంలోకి దూకేసి..**

సుందర హవాయి దీవుల్లో కార్చిచ్చు ప్రాణ నష్టం.. ఊహించని రీతిలో పెను నష్టం మిగిల్చింది. నలువైపులా నుంచి అగ్ని కీలలు ఎగసి పడగా.. అదే సమయంలో పెనుగాలులు తోడవ్వడంతో పెను విషాదం మిగింది. 36 మంది మరణించినట్లు అధికారులు ప్రకటించగా.. మృతుల సంఖ్య మరింతగా పెరిగేలా కనిపిస్తోంది. మౌయి ద్వీపంలోని రిసార్ట్ నగరం లహైనా బుగ్గిపాలైన దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.

అడవుల్లో కార్చిచ్చు రాజుకోగా.. హరికేన్ గాలులతో ఆ మంటలు శరవేగంగా వ్యాపించాయి. ప్రాణాలు కాపాడుకునేందుకు ప్రజలు తలోదిక్కు పరుగులు తీశారు. మరోవైపు మంటలు ఉవ్వెత్తున్న ఎగసిపడుతూ.. గాలుల కారణంగా మరింత త్వరగా వ్యాపించుకుంటూ పోయాయి. దీంతో.. భారీ నష్టం సంభవించింది. సహాయక చర్యల కోసం రంగంలోకి దిగాయి బృందాలు.

"ఇప్పటివరకు చూడని ఘోరమైన విపత్తును మేము ఎదుర్కొన్నాము. లహైనా మొత్తం కాలిపోయింది. ఇది ఒక అపోకలిప్స్(ఘోర విపత్తు) లాంటిది అని ప్రాణాలు రక్షించుకున్న లహైనా వాసులు చెబుతున్నారు. చాలామంది మంటలు, పొగ నుంచి రక్షించుకునేందుకు పసిఫిక్ మహాసముద్రంలోకి దూకేశారు. ఒక బాంబు పడితే.. ఒక యుద్ధం జరిగితే ఎలా ఉంటుందో.. అలా మారిపోయింది ఆ నగరం పరిస్థితి. హవాయ్ దీవుల్లోనే మౌయి %ఖీుబఱ%





అతిపెద్ద ద్వీపం. చారిత్రకంగానూ దీనికి ఓ గుర్తింపు ఉంది. అందులో ప్రధాన పర్యాటక ప్రాంతం(నగరం) లహైనానే. మంగళవారం రాత్రి అడవుల్లో ప్రారంభమైన మంటలు.. వేల ఎకరాలను నాశనం చేశాయి. దీనికి తోడు తుపాను గాలుల ప్రభావంతో అగ్నికీలలు అన్నివైపులా శరవేగంగా వ్యాపించాయి. పశ్చిమ భాగం ద్వీపం దాదాపు తుడిచిపెట్టుకుపోయిన దృశ్యాలు కనిపిస్తున్నాయి.

## ఆద్యంతం నష్టాల్లోనే



దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు నష్టాల్లో ముగిశాయి. ఈ ఉదయం ట్రేడింగ్ ప్రారంభమైనప్పటి నుంచి మార్కెట్లు నష్టాల్లోనే కొనసాగాయి. ఆర్బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాల నేపథ్యంలో మార్కెట్లు నష్టాల్లో ట్రేడ్ అయ్యాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 307 పాయింట్లు కోల్పోయి 65,688కి పడిపోయింది. నిఫ్టీ 89 పాయింట్లు నష్టపోయి 19,543 వద్ద స్థిరపడింది.

**బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:**

ఇండస్ ఇండ్ బ్యాంక్ (1.59%), జేఎస్ డబ్ల్యూ స్టీల్ (0.88%), టైటాన్ (0.83%), పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (0.73%), మహీంద్రా అండ్ మహీంద్రా (0.70%).

**టాప్ లూజర్స్:**

ఏసియన్ పెయింట్స్ (-2.89%), కోటక్ బ్యాంక్ (-1.63%), ఐటీసీ (-1.56%), యాక్సిస్ బ్యాంక్ (-1.12%), భారతి ఎయిర్ టెల్ (-1.05%).

# అవిశ్వాస తీర్మానం శక్తి.. ప్రధానిని సభకు రప్పించింది

కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానంపై మూడు రోజులుగా లోక్‌సభలో చర్చ జరుగుతోంది. చర్చలో పాల్గొనేందుకు ఈ రోజు సభకు ప్రధాని నరేంద్ర మోదీ వచ్చారు. ఈ నేపథ్యంలో ప్రధానిపై కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌధురి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. "అవిశ్వాస తీర్మానానికి ఉన్న శక్తి.. ప్రధానిని పార్లమెంటుకు వచ్చేలా చేసింది. కేంద్రంపై అవిశ్వాసం పెట్టాలనే ఆలోచన మాకు లేదు. పార్లమెంటుకు మోదీ హాజరు కావాలని, మణిపూర్‌లో జరిగిన హింసపై మాట్లాడాలని మాత్రమే అడిగాం. సభకు బీజేపీ సభ్యులు రావాలని మేం అడగలేదు. కేవలం మన ప్రధాని హాజరుకావాలని కోరాం అంతే" అని వివరించారు. దీనిపై బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అవిశ్వాస తీర్మానం.. ప్రధానిని సభకు వచ్చేలా చేసిందంటూ అధిర్ రంజన్ చౌధురి చేసిన వ్యాఖ్యలపై మండిపడింది. ప్రధాని అత్యున్నత అథారిటీ అని, అధిర్ చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్




చేసింది. నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని, అధిర్ క్షమాపణలు చెప్పాలని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషీ డిమాండ్ చేశారు. దీంతో కాంగ్రెస్ ఎంపీ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు.

## టాప్ ఆర్మీ జనరల్ ను బర్తరఫ్ చేసిన కిమ్ జాంగ్..

ఉత్తర కొరియా టాప్ ఆర్మీ జనరల్ ను ఆ దేశాధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్ బర్తరఫ్ చేశారు. అంతేకాదు యుద్ధానికి సమాయత్తం కావాలంటూ ఆర్మీని ఆదేశించారు. మరోవైపు ఆర్మీ జనరల్ గా రి యోంగ్ గిల్ ను నియమించారు. అయితే రక్షణ మంత్రిగా రి కొనసాగుతారా? లేదా? అనే విషయంలో క్లారిటీ లేదు. అమెరికా, దక్షిణ కొరియాలతో ఉత్తర కొరియాకు ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి.



నాలుగు రోజుల క్రితం ఆయుధ తయారీ కర్మాగారాల్లో ఆయన పర్యటించారు. అత్యాధునిక ఆయుధాలను స్వయంగా పరిశీలించారు. ఆయుధాల ఉత్పత్తిని, వాటి సామర్థ్యాన్ని విస్తరించే విధంగా కిమ్ జాంగ్ లక్ష్యాన్ని నిర్దేశించినట్టు సమాచారం. అత్యాధునిక ఆయుధాలు, పరికరాలతో కసరత్తులు నిర్వహించాలని ఆదేశించారు.




**ఈరోజు పుట్టిన రోజు జరుపుకుంటున్న గుమ్మడి గన్నన్ కి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు...**

**ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ నిండు నూరేళ్లు సుఖంగా జీవిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ......**

**అమ్మ నాన్న. సంధ్య. రాము. తాత నరసింహ. బాబాయ్ ప్రవీణ్. అక్క భవ్య. తమ్ముడు షణ్ముఖ త్రినాథ్. బావ యశ్వంత్. అమ్మమ్మలు తాతయ్యలు. పెద్దమ్మలు పెదనాన్నలు. అక్కలు.**

## ఫ్లిప్ కార్ట్ లో మరో జాతర...



ఈ-కామర్స్ పోర్టళ్లు ఫ్లిప్ కార్ట్, అమెజాన్ వినియోగదారులను ఆకర్షించేందుకు పోటాపోటీగా డిస్కౌంట్లతో ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. అమెజాన్ ఇటీవలే గ్రేట్ ఫ్రీడమ్ ఫెస్టివల్ పేరుతో రాయితీల బొనాంజా నిర్వహించగా... ఫ్లిప్ కార్ట్ బిగ్ సేవింగ్ డేస్ పేరుతో అమ్మకాలు నిర్వహించింది. ఫ్లిప్ కార్ట్ తాజాగా మరో భారీ డిస్కౌంట్ల జాతరకు రంగం సిద్ధం చేసింది. ఫ్లిప్ కార్ట్ లో రేపటి (ఆగస్టు 11) నుంచి 13 వరకు బిగ్ బచత్ ధమాల్ సేల్ పేరుతో విక్రయాలు చేపట్టనున్నారు. బిగ్ బచత్ ధమాల్ సేల్ లో 1 లక్షకు పైగా వస్తువులు రాయితీ ధరలకు లభ్యం కానున్నాయి. కొన్ని వస్తువులపై ఏకంగా 80 శాతం డిస్కౌంటు ఇస్తుండడం నిస్సందేహంగా వినియోగదారులను ఆకట్టుకునే అంశమే. దుస్తులు, ఫ్యాషన్ ఉపకరణాలపై 60-80 శాతం డిస్కౌంట్ ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఎప్పట్లాగానే స్మార్ట్ ఫోన్ల వంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్లపై భారీ తగ్గింపులు ఉండనున్నాయి. వాషింగ్ మెషీన్లపై 60 శాతం డిస్కౌంట్లు ఇచ్చే అవకాశాలున్నాయి. క్రెడిట్ కార్డుల ద్వారా కొనుగోళ్లతో మరో 10 శాతం వరకు అదనపు రాయితీ పొందే వీలుంది.

## బీజేపీకి మిత్రపక్షం షాక్..




న్యూఢిల్లీ : బీజేపీకి ఎన్డీయే కూటమిలోని ఓ పార్టీ షాకిచ్చింది. పార్లమెంట్‌లో ప్రతిపక్షాల అవిశ్వాస తీర్మానానికి మిజోరాంకు చెందిన ఎన్డీయే భాగస్వామి ఎంఎన్ఎఫ్ మద్దతివ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ఎంఎన్ఎఫ్ ఎంపీ లాల్రోసంగా తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... పొరుగున ఉన్న మణిపూర్ అల్లర్ల ఘటన తమను తీవ్రంగా కలచివేసిందన్నారు. మణిపూర్‌లో చెలరేగిన హింసాకాండను అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. అందుకే తాము అవిశ్వాస తీర్మానానికి మద్దతిస్తున్నట్లు తెలిపారు. అయితే తాము అవిశ్వాసానికి మద్దతివ్వడం ద్వారా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నామని కాదని, బీజేపీని వ్యతిరేకిస్తున్నామని భావించరాదన్నారు. ప్రభుత్వాలు ముఖ్యంగా మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితిని చక్కదిద్దడంలో విఫలమైందన్నారు. ఆ రాష్ట్రంలోని ప్రజల పరిస్థితి తమను తీవ్రంగా కలచివేస్తోందన్నారు. ఈ అంశపై తమ పార్టీ అధ్యక్షుడు, మిజోరామ్ ముఖ్యమంత్రి జొరాంతంగతో మాట్లాడామని, అవిశ్వాస తీర్మానానికి మద్దతివ్వడంపై ఏకాభిప్రాయం వ్యక్తం చేశారని చెప్పారు. ఈ నేపథ్యంలో తాను అవిశ్వాసానికి మద్దతుగా ఓటు వేస్తానన్నారు. జాతీయ ప్రజాస్వామిక కూటమిలో లుకలుకలు బయటపడ్డాయి. ప్రతిపక్ష ఇండియా కూటమి ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానానికి మద్దతివ్వాలని ఎన్డీయే భాగస్వామ్య పార్టీ మిజో నేషనల్ ఫ్రంట్ నిర్ణయించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ ప్రతిపాదించిన ఈ అవిశ్వాస తీర్మానంపై మంగళవారం నుంచి చర్చ జరుగుతోంది. గురువారం మధ్యాహ్నం మోదీ ఈ చర్చకు సమాధానం చెబుతారు.

ఎంఎన్ఎఫ్ ఎంపీ సీ లాల్రోసంగ గురువారం మీడియాతో మాట్లాడుతూ, తాను అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేస్తానని చెప్పారు. మణిపూర్‌లో హింసాకాండను అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని చెప్పారు. అందుకే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. దీనినిబట్టి తాను కాంగ్రెస్‌కు మద్దతిస్తున్నానని కానీ, బీజేపీని వ్యతిరేకిస్తున్నానని కానీ భావించరాదన్నారు. ప్రభుత్వాలు, మరీ ముఖ్యంగా మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం ఆ రాష్ట్రంలో పరిస్థితిని చక్కదిద్దడంలో విఫలమైందన్నారు. మణిపూర్‌లోని జో ప్రజల పరిస్థితి తమను తీవ్రంగా కలవరపరుస్తోందన్నారు. బీజేపీ నేతృత్వంలోని నార్త్ ఈస్ట్ డెమొక్రాటిక్ అలయెన్స్ లోనూ, కేంద్రంలోని ఎన్డీయేలోనూ ఎంఎన్ఎఫ్ భాగస్వామి. ఎంఎన్ఎఫ్ రాజ్యసభ సభ్యుడు కే వన్లల్వేనా మాట్లాడుతూ, మణిపూర్ పరిస్థితిని చక్కదిద్దడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని పార్లమెంటులో ఎండగట్టడాన్ని కొనసాగిస్తానని తెలిపారు. ఈ తీర్మానం గెలవాలంటే కనీసం 272 మంది ఎంపీల మద్దతు అవసరం. కానీ దాదాపు 331 మంది ఎంపీలు ప్రభుత్వానికి మద్దతిచ్చే అవకాశం ఉంది. ఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన ఇండియా కూటమికి 144 మంది ఎంపీల బలం ఉంది. ఒకవేళ బీఆర్ఎస్ కూడా మద్దతిస్తే ఈ సంఖ్య 152కు చేరుతుంది. తీర్మానం వీగిపోవడం ఖాయమని తెలిసినప్పటికీ ఇండియా కూటమి ఈ చర్యకు ముందడుగు వేసింది. మణిపూర్ సమస్యపై మోదీ మాట్లాడేలా చేయడం ద్వారా 'పైకి కనిపించే యుద్ధం'లో గెలవడం కోసం ఇది దోహదపడుతుందని సమర్థించుకుంటోంది. మోదీ 2018లో తొలిసారి అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొన్నారు.

# చిరు లీక్స్ అందుకే.. ఆ భయంతోనే బీజేపీకి బ్రదర్స్ సరెండర్

**జనసేనలో చేరేందుకు చిరంజీవి సిద్ధంగా ఉన్నారు: కేఏ పాల్**

**జనసేనలో చేరడంపై చిరంజీవి లీక్స్ ఇస్తున్నారన్న కేఏ పాల్**

**చిరంజీవి జనసేన వైపు మొగ్గుతాడని తాను ముందే చెప్పా**

**సిగ్గుంటే ఎవరైనా జనసేనలో చేరతారా అంటూ విమర్శలు**

**పవన్ విశాఖలో వారాహి యాత్ర బీజేపీ కోసమే చేస్తున్నాడని వ్యాఖ్యలు**

**తూర్పుగోదావరి:** ఏపీ రాజకీయాలపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ మరోసారి స్పందించారు. జనసేన పార్టీలో చేరేందుకు చిరంజీవి సిద్ధంగా ఉన్నారని అన్నారు. జనసేనలో చేరడంపై చిరంజీవి లీక్స్ ఇస్తున్నాడని, ఆయన జనసేన వైపు వెళతాడని తాను ముందే చెప్పానని కేఏ పాల్ వెల్లడించారు. అసలు, సిగ్గుంటే ఎవరైనా జనసేనలో చేరతారా? అని ప్రశ్నించారు. చిరంజీవి తాను కూడా జనసేనలో చేరుతానని లీక్స్ ఇస్తున్నాడని, ఐటీ రైడ్లు, ఈడీ రైడ్లకు భయపడి బీజేపీకి సరెండర్ అవుతున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్. నటుడు చిరంజీవి, ఆయన సోదరుడు జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ తీరుపై కేఏ పాల్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "2008లో ప్రజారాజ్యం పార్టీ పెట్టినపుడే చెప్పాను. వీళ్ళు కాంగ్రెస్ పార్టీ ఏజెంట్లు.. పార్టీని ఎప్పటికైనా కాంగ్రెస్‌లో కలిపేస్తారని. చెప్పినట్లుగానే.. చిరంజీవి తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయడానికి ఐదు వేల కోట్లు తీసుకున్నాడు. ఆయన మాత్రం ప్రజారాజ్యం పార్టీలో టిక్కెట్లు కోసం 1,500 కోట్లు కలెక్ట్ చేశారు. భార్యల బంగారం అమ్ముకొని అప్పట్లో కాపులు ప్రజారాజ్యం పార్టీలో టికెట్లు కొనుక్కున్నార"ని పాల్ వ్యాఖ్యానించారు. చిరంజీవి, పవన్ కల్యాణ్ ప్రజలను మాయ చేస్తున్నారని, వారి మాటలు నమ్మవద్దని విజ్ఞప్తి



చేశారు. 2024 ఎన్నికల తర్వాత బీజేపీలో జనసేన విలీనం తథ్యమని అన్నారు. ప్రస్తుతం పవన్ కల్యాణ్ విశాఖలో చేస్తున్న వారాహి యాత్ర కూడా బీజేపీ కోసమేనని కేఏ పాల్ విమర్శించారు. దీనిపై చిరంజీవి, పవన్ కల్యాణ్, నాగేంద్రబాబులతో చర్చించేందుకు తాను సిద్ధం అంటూ పాల్ సవాల్ విసిరారు. అప్పట్లో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్ లో కలిపేసేందుకు రూ.5 వేల కోట్లు తీసుకున్నారని ఆరోపణలు చేశారు

**ఆ భయంతోనే బీజేపీలోకి..**

కేవలం ఈడీ, ఐటీ రైడ్లకు భయపడే చాలామంది బీజేపీకి సరెండర్ అవుతున్నారు. సుజనా చౌదరి, సీఎం రమేష్ లాంటి వాళ్లు కూడా అందుకే బీజేపీలో కలిసిపోయారు. చిరంజీవి తనవద్ద ఉన్న వేల కోట్ల రూపాయలు, తనకిచ్చిన ప్యాకేజ్ డబ్బులు విషయంలో పవన్ కల్యాణ్ ఐటీ రైడ్‌లు జరుగుతాయని భయపడుతున్నారు. ఈ క్రమంలోనే బీజేపీకి దగ్గరవుతున్నారు. రాష్ట్రానికి ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చని మోదీని, ఎన్డీయేని పవన్ కల్యాణ్ గెలిపించమని కోరడం ఎంతవరకు కరెక్ట్. అసలు మోదీని గెలిపించాలంటున్న పవన్ కల్యాణ్, చిరంజీవికి బుద్ధి, సిగ్గు ఏమాత్రమైనా ఉందా?. బుద్ధున్న వాళ్ళు ఎవరైనా సరే జనసేనలో ఉంటారా?. బడుగు, బలహీన వర్గాలను మోసం చేస్తున్న మోదీని సమర్థిస్తున్న చిరంజీవి, పవన్ కళ్యాణ్ ల ను ఆదరించొద్దు. జనసేనలో బిహైండ్ ది స్క్రీన్ చిరంజీవి ఉన్నారు. ఆయన ఎంతో మంచోడిలా నటిస్తారు. కానీ, లోపల అంతా కుతంత్రమే.. మాయే. చిరంజీవి పవన్ కల్యాణ్‌ను నమ్మొద్దు. పవన్ చేసేది వారాహి యాత్ర కాదు.. బీజేపీ యాత్ర.

**వాళ్లకు పడ్డ ఓట్లు చూడండి**

చిరంజీవి, పవన్ కల్యాణ్, అరవింద్, నాగబాబులకు నా ఛాలెంజ్. రాజమండ్రిలో పవన్ కల్యాణ్‌గానీ, చిరంజీవిగానీ పోటీ చేయమనండి. నేనూ పోటీ చేస్తాను. ఎవరు గెలుస్తారో చూద్దాం. వారికి డిపాజిట్లు కూడా రావు. ఎందుకంటే.. చిరంజీవికి 18 శాతం ఓట్లు వస్తే, పవన్ కల్యాణ్ 6% మాత్రమే ఓట్లు వచ్చాయి. అది చాలదా వాళ్ల ఆదరణ ఏంటో చెప్పడానికి. ఎద్దు పిల్లి కాలు తొక్కితే.. పిల్లి ఎలుక వైపు చూసిందట.. చంద్రబాబు, పవన్ కల్యాణ్ తీరు అలా ఉంది. పోలవరం ప్రాజెక్టుకు డొనేషన్ ఇప్పిస్తానంటే చంద్రబాబు బిజినెస్ చేశారు. మోదీ, కేసీఆర్, చంద్రబాబు చేసిన కబ్జా భూములు లాగేసుకుని ప్రజలకు దానం చేస్తాను. ఎవర్ని వదిలిపెట్టేది లేదు. ప్రాణం ఉన్నంతవరకు మోదీని, ఆయన బీ - పార్టీలను వదలను

# పీఏసీఎస్‌లు బలోపేతం కావాలి

- మొదటి పేజీ తరువాయి

పీఏసీఎస్‌లు, ఆర్బీకేలు భాగస్వామ్యం కావాలి. అందుకే వీటి నెట్‌వర్క్‌ను కూడా విస్తృతం చేయాల్సిన అవసరం ఉంది. ఆర్బీకేల రూపంలో ప్రతి గ్రామంలో కూడా ఆప్కాబ్‌కు, జిల్లాకేంద్ర బ్యాంకులకు శాఖలు ఉన్నట్టే.

మరే ఇతర బ్యాంకుకు లేని అవకాశం సహకార బ్యాంకులకు మాత్రమే ఉంది. వీటి ద్వారా కార్యకలాపాలను మరింత ముమ్మరం చేయాలి. ఈ లక్ష్యం దిశగా పీఏసీఎస్(ప్యాక్స్), డీసీసీబీ, డీసీఎంఎస్, ఆప్కాబ్‌లు వాటి కార్యకలాపాలు పెంచాలి. ఆప్కాబ్‌లో గతంలో చూడని పురోగతి కనిపిస్తోంది.

ఆప్కాబ్ మన బ్యాంకు

దీన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలి. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను, రైతు భరోసా కేంద్రాలను ఒకదానితో ఒకటి అనుసంధానం చేశాం.

%--% ప్రతి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోకి 3 నుంచి 4 ఆర్బీకేలను తీసుకు వచ్చాం.

%--%క్రెడిట్ మరియు నాన్ క్రెడిట్ సేవలు పీఏసీఎలు ఆర్బీకేల ద్వారా అందిస్తున్నాయి :

%--% రుణాలకు సంబంధించి దరఖాస్తులు ఆర్బీకేల ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు స్వీకరిస్తున్నాయి:

**డీసీఎంఎస్‌లపై ప్రత్యేక దృష్టి.**

ఇలాంటి మార్పులు వచ్చిన నేపథ్యంలో డీసీఎంఎస్‌ల పనితీరుపై పూర్తిస్థాయి అధ్యయనం చేయాలి:

ఆర్బీకేలు వచ్చిన నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న అవసరాలకు అనుగుణంగా డీసీఎంఎస్ పనులు, కార్యక్రమాలపై ఒక అధ్యయనం చేయాలన్న సీఎం. వాటి కార్యకలాపాలను మరింత ప్రయోజనం చేకూర్చేలా, తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేయాలన్న సీఎం. వ్యవసాయ ఉత్పత్తులు వాటి ధరలపై ఎప్పటికప్పుడు సీఎంయాప్ ద్వారా వివరాలు వస్తున్నాయి: ఎక్కడైనా కనీస గిట్టుబాటు ధర లభించకపోయినా, నిరాశాజనకంగా ఉన్నా సీఎం యాప్ ద్వారా వివరాలు తెలియగానే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోంది: ఈ ప్రక్రియలో డీసీఎంఎస్‌లకు సముచిత పాత్ర కల్పించడానికి తగిన చర్యలు తీసుకోవాలి: దీంతోపాటు



ప్రైమరీ, సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ వ్యవస్థలు డీసీఎంఎస్‌ల ద్వారా ఇంటిగ్రేడ్ కావాలి : వీటన్నింటిమీదా సమూల అధ్యయనం చేసి చర్యలకోసం తగిన నివేదిక ఇవ్వాలని ఆదేశించిన ముఖ్యమంత్రి.

జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల్లో ప్రొఫెషనలిజం పెంచాం: అలాగే పీఏసీఎస్‌లు, డీసీఎంఎస్‌లలో కూడా ప్రొఫెషనలిజం పెంచాల్సిన అవసరం ఉంది : మన రాష్ట్రం వ్యవసాయ ఆధారిత రాష్ట్రం : అందుకే ఈ రంగంలో ఉన్న, అనుబంధంగా ఉన్న ప్రతి వ్యవస్థనూ కూడా బలోపేతం చేసుకోవాలి:

**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో మరింత ప్రొషెషలిజం.**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో ప్రొఫెషనలిజం తీసుకురావాలన్న సీఎం. పీఏసీఎస్‌ల ద్వారా రైతులకు అందించే ఎరువులు, మిగిలిన వాటిలో నాణ్యత అనేది చాలా ముఖ్యమైనదని స్పష్టంచేసిన సీఎం. ఎట్టి పరిస్థితుల్లోనూ కల్తీలకు ఆస్కారం లేకుండా చూడాలన్న సీఎం. ఆర్బీకేలకు ఒక ప్రాంతీయ కార్యాలయాల మాదిరిగా పీఏసీఎస్‌లు వ్యవహరించాలన్న సీఎం. పీఏసీఎస్‌ల కింద నడిచే పెట్రోలు బంకుల్లో ఎలక్ట్రిక్ వాహనాలకు ఛార్జింగ్ యూనిట్లు కూడా ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశం. నవంబర్‌నాటికి పీఏసీఎస్‌లలో పూర్తిస్థాయి కంప్యూటరీకరణ: ఆర్బీకేల్లోని బ్యాకింగ్ కరస్పాండెంట్.. ఈ వ్యవస్థలో ఒకభాగం కావాలన్న సీఎం. గ్రామీణ ఆర్థిక వ్యవస్థల్లో పీఏసీఎస్‌లు కీలక పాత్ర పోషించాలన్న సీఎం. కమర్షియల్ బ్యాంకుల కన్నా.. తక్కువ వడ్డీలకే రైతులకు, మహిళలకు వడ్డీలు ఇవ్వాలన్న సీఎం. బంగారంపై ఇచ్చే రుణాలపై కమర్షియల్ బ్యాంకుల కన్నా తక్కువ వడ్డీకే రుణాలు ఇవ్వాలన్న సీఎం. బంగారంపై రుణాలు అన్నవి పూర్తి భరోసా ఉన్న రుణ ప్రక్రియ అని, దీనివల్ల నష్టం ఉండదని, దీన్ని దృష్టిలో ఉంచుకుని తక్కువ వడ్డీకే రుణాలు ఇవ్వాలన్న సీఎం. పీఏసీఎస్‌లు, ఆర్బీకేల నెట్ వర్క్ పెద్దదని, దీనిద్వారా గ్రామలకు అత్యంత సమీపంలో తక్కువ సేవలు అందుతాయన్న సీఎం. ఈ నెట్‌వర్క్‌ను వినియోగించుకోవాలన్న సీఎం. గ్రామస్థాయిలో రుణాలు తక్కువ వడ్డీకి ఇవ్వడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు అత్యంత చేయూతనిచ్చినట్టు అవుతుందన్న సీఎం.

**పీఏసీఎస్‌లపై సీఎంకు వివరాలందించిన అధికారులు.**

2019తో పోలిస్తే 2023 నాటికి పీఏసీఎస్‌లో ఆర్థిక కార్యకలాపాలు 84.32 శాతం పెరిగాయని వెల్లడించిన అధికారులు. 2019 వరకూ పీఏసీఎస్‌లో ఆర్థిక కార్యకలాపాలు రూ.11,884.97 కోట్లు కాగా, 2023 నాటికి ఈ మొత్తం రూ.21,906 కోట్లకు చేరిందని వెల్లడి. రాష్ట్రంలో 400 పీఏసీఎలు నష్టాలనుంచి బయటకు వచ్చాయన్న అధికారులు. పీఏసీఎస్‌లు ఎందుకు నష్టాల్లోకి వచ్చాయన్న దానిపై పరిశీలన చేయాలన్న సీఎం. లాభాల బాట పట్టించడానికి తగిన చర్యలు తీసుకోవాలన్న సీఎం. అలాగే డీసీసీబీలు కూడా లాభాల బాటలోకి రావాలని సీఎం ఆదేశం.

– వెబ్ ల్యాండ్స్ మరియు రెవెన్యూ రికార్డ్స్‌ను పూర్తిగాఅప్‌డేట్ చేయాలని, ఆ వివరాలు పీఏసీఎస్‌ల వద్ద అందుబాటులో ఉండాలన్న సీఎం.– దీనివల్ల రికార్డుల స్వచ్ఛీకరణ జరుగుతుందని, తద్వారా పారదర్శకత పెరుగుతుందున్న సీఎం. – పీఏసీఎస్‌ల ద్వారా రుణాలు మంజూరు ప్రక్రియ సరళతరంగా, సమర్థవంతంగా ఉండాలని ఆదేశించిన సీఎం.

# మా ఓపిక నశించింది...

- మొదటి పేజీ తరువాయి

నియోజకవర్గం దొడ్లేరులో వైసీపీ బాధితులతో లోకేశ్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీ బాధితుల గోడు విని తీవ్రంగా చలించిపోయారు. అనంతరం మాట్లాడుతూ... జగన్ రెడ్డి కులం ఫ్యాక్షనిజం, మతం సైకోయిజం అని విమర్శించారు. అందుకే రాష్ట్రంలో మారణహోమం సృష్టిస్తున్నాడని అన్నారు. "బ్యాంకులను ముంచేసి లక్ష కోట్లు దొబ్బి 14 నెలలు చిప్పకూడు తిన్న 420 ముఖ్యమంత్రి కావడం వల్లే టీడీపీ కేడర్ తో పాటు రాష్ట్ర ప్రజలు నరకం చూస్తున్నారు. మేం కార్యకర్తలను రెచ్చగొడుతున్నామని సజ్జల అంటున్నారు, మా వాళ్లను ఊచకోత కోస్తుంటే చూస్తూ ఊరుకోవాలా? కేడర్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత నాపై ఉంది. ఇక మా ఓపిక నశించింది... మా వాళ్ల జోలికొస్తే జరగబోయేది యుద్ధమే.

రాష్ట్రంలో రాక్షస పాలనకు జగన్ శ్రీకారం చుట్టాడు... నేను ఫుల్ స్టాప్ పెడతాను. కార్యకర్తలను హతమార్చారు, తప్పుడు కేసులు పెట్టారు, ఇప్పుడు ఏకంగా మా అధినేతపైనే హత్యాయత్నం చేశారు, మరోసారి ఆయన జోలికొస్తే జరగబోయే పరిణామాలకు జగన్మోహన్ రెడ్డే బాధ్యత వహించాల్సి ఉంటుంది. చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడిచేసిన వాడికి, మమ్మల్ని బూతులు తిట్టేవారికి మంత్రి పదవులు ఇస్తున్నారు, దీని ద్వారా ప్రజలకు ఏమి సంకేతాలు ఇవ్వాలనుకుంటున్నారు? జగన్ ఒక సైకో... చిత్తూరు ఎస్పీ రిషాంత్ రెడ్డి లాంటి సైకోలను జిల్లాకు ఒకర్ని తయారు చేసి మా కార్యకర్తల పైకి ఉసిగొల్పుతున్నారు. వైసీపీ గూండాల మాటలు విని మా కేడర్ ను వేధించే పోలీసులను వదిలేది



లేదు. 9 నెలల్లో అధికారంలోకి రాబోయేది మేమే. టీడీపీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిపై జ్యుడీషియల్ విచారణ జరిపి, ఉద్యోగాల నుంచి డిస్మిస్ చేస్తాం, తీవ్రతను బట్టి కటకటాల వెనక్కి కూడా పంపుతాం. వైసీపీ నేతలకు తొత్తులుగా మారి మా వాళ్లను ఇబ్బంది పెట్టిన వాళ్లు మూల్యం చెల్లించుకోక తప్పదు. కేసులకు కార్యకర్తలెవరూ భయపడాల్సిన పనిలేదు. నాపై 20 కేసులు ఉన్నాయి, జేసీ ప్రభాకర్ రెడ్డిపై 74 కేసులు బనాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే కేసులుపెట్టి, దాడులు పెడుతున్నారు. గతంలో బీహార్ లో ఇలాంటి పరిస్థితులు ఉండేవి, ఇప్పుడు జగన్ ఏపీని బీహార్ లా మార్చేశాడు. అధికారంలోకి రాగానే తెలుగుదేశం పార్టీ కేడర్ పై పెట్టిన తప్పుడు కేసులన్నీ ఎత్తేస్తాం. పసుపు సైనికులు ధైర్యంగా ఉండండి... ఈ లోకేశ్ మీకు అండగా నిలచి గుండెల్లో పెట్టుకొని కాపాడతాడు" అంటూ తీవ్రస్థాయిలో స్పందించారు.

# యువత తోడుంటే ఏదైనా సాధ్యమే

- మొదటి పేజీ తరువాయి

అవసరమైతే 'కోడికత్తి' శ్రీనును కూడా చంపేస్తారు అని వ్యాఖ్యానించారు. పుంగనూరులో నాపై హత్యాయత్నం జరిగితే, నాపైనే కేసు పెట్టారు అని చంద్రబాబు వెల్లడించారు. హత్యా రాజకీయాలు చేసేవారిని భూస్థాపితం చేస్తాం అని హెచ్చరించారు. టీడీపీ అధికారంలోకి రాగానే రైతును రాజును చేస్తాం... రైతులకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం అని హామీ ఇచ్చారు. ఏపీలో గంజాయి విచ్చలవిడిగా దొరుకుతోందని చంద్రబాబు పేర్కొన్నారు. యువత భవిష్యత్ తో ఆడుకుంటున్నారని తెలిపారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు.

"నా దగ్గర అభివృద్ధి మంత్రం ఉంది. నా ఆలోచనా విధానం దద్దమ్మలకు అర్థం కాదు. ఉద్యోగాల కల్పన మాతోనే సాధ్యం. టీడీపీ అధికారంలోకి రాగానే పెట్టుబడులు ఎలా వస్తాయో చూడండి. టీడీపీ అధికారంలోకి వచ్చాక భవిష్యత్తులో విద్యుత్ చార్జీలు పెంచబోమని హామీ ఇస్తున్నా. యువత నా వెనుక ఉంటే ఏదైనా సాధిస్తానన్న నమ్మకం నాకుంది. యువత ముందుకు వస్తే తెలుగుజాతి ప్రపంచంలోనే నెంబర్ అవుతుంది. శారీరకంగా కష్టపడడం కాదు, తెలివితేటలతో కష్టపడదాం. హ్యాపీగా పనిచేద్దాం... ప్రపంచానికి సత్తా చాటుదాం. కొత్తూరులో మీ ఉత్సాహం చూస్తుంటే ఇక్కడే ఉండిపోవాలనిపిస్తోంది... కానీ నేను చాలా దూరం వెళ్లాల్సి ఉంది. యువత భవిష్యత్ బాగుండాలంటే సైకో పోవాలి. మతిస్థిమితం లేని వ్యక్తి ఏ పనులు చేస్తాడో, మన ముఖ్యమంత్రి అవన్నీ చేస్తాడు. ఇలాంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా మనకు అవసరమా?" అంటూ చంద్రబాబు ప్రసంగించారు.



ప్రసంగం అనంతరం డీజే బాక్సుల్లోంచి సైకో పోవాలి సైకిల్ రావాలి అనే పాట వినిపించడంతో సభకు వచ్చినవారు డ్యాన్సులు చేశారు. వారిని చూసి చంద్రబాబు కూడా చేతులూ ఊపుతూ తన ఉత్సాహం ప్రదర్శించారు.

**ఏ ప్రాజెక్టుకు ఎంత ఖర్చు చేశారో చెప్పగలరా?**

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు ఇవాళ శ్రీకాకుళం జిల్లా వంశధార ప్రాజెక్టును పరిశీలించారు. ప్రాజెక్టు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు వద్ద సెల్ఫీ తీసుకుని వైసీపీ ప్రభుత్వానికి చాలెంజ్ విసిరారు. ఇక, ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సందర్భంగా చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విజయనగరం జిల్లాలో పేదరికం ఎక్కువగా ఉందని తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో 9 లక్షల ఎకరాల సాగు భూమి ఉందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కువ వర్షపాతం నమోదయ్యే జిల్లా శ్రీకాకుళం అని చంద్రబాబు వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లాతో పోల్చితే, అందులో సగం వర్షపాతమే అనంతపురం జిల్లాలో నమోదవుతుందని వివరించారు. "తారకరామ తీర్థ సాగర్ రిజర్వాయర్ కు టీడీపీ ప్రభుత్వం రూ.104 కోట్లు ఖర్చు పెట్టింది... ఇదే ప్రాజెక్టుకు వైసీపీ ప్రభుత్వం ఖర్చు చేసింది రూ.57 కోట్లు! తారకరామ తీర్థ సాగర్ పనులు 41 శాతం పూర్తయ్యాయి. మద్దువలస రిజర్వాయర్ కు వైసీపీ సర్కారు రూ.1.3 కోట్లు ఖర్చు పెట్టింది. టీడీపీ హయాంలో తోటపల్లి బ్యారేజికి రూ.237 కోట్లు ఖర్చు చేశాం. తోటపల్లి బ్యారేజికి వైసీపీ ప్రభుత్వం ఖర్చు చేసింది రూ.12 కోట్లే. గజపతినగరం బ్రాంచ్ కెనాల్ కు టీడీపీ రూ.49.75 కోట్లు ఖర్చు చేసింది. ఇదే కెనాల్ కు వైసీపీ సర్కారు రూ.4.71 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది. నాగావళి-వంశధార నదుల అనుసంధానానికి వైసీపీ ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదు. ఏ ప్రాజెక్టుకు ఎంత ఖర్చు పెట్టారో చెప్పాలని సంబంధిత మంత్రికి సవాల్ విసురుతున్నా" అంటూ చంద్రబాబు స్పష్టం చేశారు.

## రేణుదేశాయ్ వీడియోపై ఘాటుగా స్పందించిన అంబటి రాంబాబు

అమ్మా రేణా... మా క్యారెక్టర్లు సినిమాల్లో పెట్టవద్దని మీ మాజీకి చెప్పాలన్న అంబటి

శునకానందం పొందవద్దని పవన్ కల్యాణ్‌కు చెప్పండని సూచన

మీ మాజీకి చెప్పాలంటూ వ్యాఖ్యానించిన ఏపీ మంత్రి



రేణుదేశాయ్ వ్యాఖ్యలపై ఆంధ్రప్రదేశ్ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు స్పందించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా అనుసంధాన వేదిక ట్విట్టర్ (ఎక్స్) ద్వారా ట్వీట్ చేశారు. తమ క్యారెక్టర్లను వారి సినిమాలలో పెట్టి శునకానందం పొందవద్దని పవన్ కల్యాణ్‌కు చెప్పాలని సూచించారు. 'అమ్మా రేణా! మీ మాజీకి చెప్పు. మా క్యారెక్టర్లు పెట్టి శునకానందం పొందొద్దని !' అని ట్వీట్ చేశారు. అంతకుముందు, పవన్ మూడు పెళ్లిళ్లపై వెబ్ సిరీస్ తీస్తామనడంపై రేణుదేశాయ్ ఓ వీడియో ద్వారా మాట్లాడుతూ... పవన్ కల్యాణ్ డబ్బు మనిషి కాదని, ఆయనకు ఓ ఛాన్స్ ఇవ్వాలని, రాజకీయంగా తన మద్దతు ఆయనకేనని చెప్పారు. మూడు పెళ్లిళ్ల అంశం వదిలి వేయాలని కోరారు. ఆయన పిల్లలనే కాదు.. ఎవరి పిల్లలనీ రాజకీయాల్లోకి లాగవద్దని కోరారు.

## నాశనం చేయడానికి ఒక్కడు వచ్చాడు

- మొదటి పేజీ తరువాయి



జగన్... నువ్వు రాజ్యాంగానికి కట్టుబడి పనిచేయవు, పోలీసులను, అధికారులను బెదిరిస్తావు... అందరూ నీకు లోబడి ఉండాలని భావించే వ్యక్తివి నువ్వు అంటూ తీవ్ర విమర్శలు చేశారు. జగన్ గుర్తుంచుకో... కేంద్రంతో నిన్ను ఆడించకపోతే చూడు... మీ నేతల అక్రమాల చిట్టా కేంద్రానికి ఇస్తాను... అప్పుడేం జరుగుతుందో చూడు అంటూ ఘాటు హెచ్చరిక చేశారు.

వైసీపీ గెలిస్తే విశాఖలో కొండలతో సహా దోచుకుంటాడు అని తాను 2019లోనే చెప్పానని, ఇప్పుడు చూడండి ఏంచేస్తున్నాడో అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.

"మీరు ఎన్నుకుంది దోపిడీలు చేసుకునే వ్యక్తిని. ఇలాంటి వాళ్లను ఐదేళ్లు భరించలేరు అని అందుకే గత ఎన్నికల్లో వైసీపీని గెలిపించవద్దని చెప్పాను. జగన్ ముఠా తెలంగాణ ప్రాంతాన్ని కూడా దోచుకుంటే అక్కడి వారు తన్ని తరిమేశారు. విశాఖలో రుషికొండను తవ్వేశారు. తుపానుల నుంచి కాపాడే కొండను చెక్కి పడేశారు. ఎర్రమట్టి దిబ్బలను దోచేస్తున్నారు. వైసీపీ దోపిడీలు అడ్డుకోలేరా? వచ్చే ఎన్నికల్లో మాకు ఓటేయండి... ఒక్కసారి జనసేనకు అండగా నిలబడండి... మీ కోసం నేను నిలబడతా" అని స్పష్టం చేశారు.

**వాలంటీర్లకు ఓటీపీతో పనేంటి?: పవన్ కల్యాణ్**

ప్రజల డేటా దుర్వినియోగానికి ఏపీలో వాలంటీర్ వ్యవస్థ కారణమవుతోందంటూ పోరాటం ప్రారంభించిన పవన్ కల్యాణ్ ఎన్ని విమర్శలు వచ్చినా ఎక్కడా తగ్గేదేలేదంటున్నారు. ఇవాళ విశాఖ సభలోనూ పవన్ వాలంటీర్ల ప్రస్తావన తీసుకువచ్చారు. వాలంటీర్లకు ఓటీపీతో పనేంటి? అని ప్రశ్నించారు. ఓటీపీ అడిగి మొన్న రాజమండ్రిలో డబ్బు దోచుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కొయ్యలగూడెంలో ఒక వాలంటీర్ మహిళ వేలిముద్రతో బ్యాంక్ నుంచి రూ.1.70 లక్షలు దోచేశాడని వివరించారు. పెందుర్తిలో ఒక వాలంటీర్ వృద్ధురాలిని చంపి నగలు దోచేశారని తెలిపారు. వాలంటీర్లు డేటా సేకరించడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేశారు. జగన్ వాలంటీర్లతో, ప్రభుత్వ ఉద్యోగులతో తప్పులు చేయిస్తున్నాడని పవన్ కల్యాణ్ విమర్శించారు. గతంలోనూ అన్న, అక్క అంటూ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో తప్పులు చేయించి, వారు జైలుకు వెళ్లడానికి కారకుడయ్యాడని ఆరోపించారు. "నేను వాలంటీర్ వ్యవస్థలోని లోపాల గురించి మాట్లాడాను. సింహాద్రి అప్పన్న సాక్షిగా చెబుతున్నా... వాలంటీర్ల పొట్టకొట్టాలన్నది నా ఉద్దేశం కాదు. అవసరమైతే ఇంకో రూ.5 వేలు ఎక్కువగా ఇచ్చే వ్యక్తిని నేను. కానీ మీతో జగన్ తప్పు చేయిస్తున్న విషయాన్ని గుర్తించండి. ప్రజల నుంచి సేకరించిన ఆధార్, బ్యాంక్, ఇతర వివరాలను నానక్ రామ్ గూడలోని ఫీల్డ్ ఆపరేషన్స్ ఏజెన్సీకి అప్పగిస్తున్నారు" అని స్పష్టం చేశారు.

మన రాష్ట్రంలో 30 వేల మందికి పైగా మహిళలు, అమ్మాయిలు ఆచూకీ లేకుండా పోయారని నేను చెబితే వైసీపీ గూండాలు తిట్టారు అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తాను హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి చెప్పానని, నోబెల్ గ్రహీత కైలాస్ సత్యార్థి కూడా ఆ విషయాన్ని బలపరుస్తూ, హ్యూమన్ ట్రాఫికింగ్ లో ఏపీ 3వ స్థానంలో ఉందని తెలిపారని వివరించారు. ముఖ్యంగా విశాఖ నుంచి ఎక్కువమంది అక్రమ రవాణాకు గురైనట్టు తెలిపారని వెల్లడించారు. మొన్న పార్లమెంటులో కేంద్ర మంత్రి కూడా ఇదే విషయాన్ని చెప్పారని పేర్కొన్నారు.

## భారీగా తగ్గిన టమాట ధరలు..

## మదనపల్లె మార్కెట్‌లో రేటు ఇదే!

గత నెలలో రికార్డుల మోత మోగించిన టమాటాలు

మదనపల్లె మార్కెట్ యార్డులో భారీగా తగ్గిన ధరలు

**కిలో రూ.50 %--% 64 దాకా పలికిన గ్రేడ్ 'ఏ' టమాటాలు**



రికార్డు రేట్లతో మోత మోగించిన టమాటాలు దిగివస్తున్నాయి. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె వ్యవసాయ మార్కెట్ యార్డులో టమాట ధరలు భారీగా తగ్గుముఖం పట్టాయి. నాలుగు రోజులుగా మార్కెట్‌కు భారీగా పంట వస్తుండటంతో ధరలు తగ్గుతున్నాయి. బుధవారం వరకు కిలో రూ.80 నుంచి రూ.100 వరకు అత్యధికంగా పలికింది. అయితే ఈ రోజు గ్రేడ్ 'ఏ' టమాటాలు కిలో రూ.50 నుంచి రూ.64 వరకు పలికాయి. గ్రేడ్ 'బి' రూ.36 నుంచి రూ.48 వరకు పలికాయి. సగటున కిలో రూ.44 నుంచి రూ.60 మధ్య రైతుల నుంచి వ్యాపారులు కొనుగోలు చేసినట్లు మార్కెట్ యార్డ్ కార్యదర్శి అభిలాష్ తెలిపారు. మదనపల్లి మార్కెట్ చరిత్రలోనే తొలిసారిగా గత నెల 30న కిలో టమాటాలు అత్యధికంగా రూ.196 పలికాయి. ఇక వినియోగదారులకు చేరేసరికి ఆ రేటు భారీగా పెరిగిపోయింది. తెలుగు రాష్ట్రాల్లో కొన్ని చోట్ల రూ.250 దాకా పలికింది. ఇటీవల రూ.200 నుంచి రూ.100కు పడిపోగా.. ఇప్పుడు మరింత తగ్గాయి. రేట్లు సాధారణ స్థితికి చేరుకుంటుండటంతో ప్రజలు ఊపిరిపీల్చుకుంటున్నారు.

## కాల్వపల్లి గ్రామంలో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన బీర్ల ఐలయ్య



**యాదాద్రి భువనగిరి జిల్లా** పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, ఆగస్టు 10: ఆలేరు నియోజకవర్గంలోని రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యం తో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికి సేవ చేయడమే లక్ష్యంగా బీర్ల ఫౌండేషన్ పని చేస్తుందని తెలిపారు.నియోజకవర్గంలోని కరోనా సమయంలో ప్రతి గడపకు ఉడుత భక్తి గా నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఎవరికి ఏక్కడ ఆపద వచ్చినా నేను అండగా ఉంటానాని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, కిసాన్ సేల్ రాష్ట్ర నాయకులు బుడిగి పెంటయ్య, రాష్ట్ర సర్పంచ్ ఫోరం ప్రధాన కార్యదర్శి బీర్ల శంకర్, జిల్లా నాయకులు సిలివేరు బాలరాజు, ఎస్సీ సెల్ భూపతి యాదగిరి, మాజీ మార్కెట్ డైరెక్టర్ విట్టల్ నాయక్, ఓబీసీ సెల్ అధ్యక్షుడు బొంత సుధాకర్, మహిళా అధ్యక్షురాలు అంబా భాయ్, గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్, రామ్ రెడ్డి, తిరుపతి, యూత్ జిల్లా నాయకులు ఇంజా నరేష్, నాయకులు రవీందర్ నాయక్ రాంగ్ గళ్ళ అమరేందర్, మండల నాయకులు,కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు

## గృహలక్ష్మి పథకం యొక్క దరఖాస్తు తేదీని పొడిగించాలని మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా



**యాదాద్రి భువనగిరి జిల్లా** పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, ఆగస్టు 10: కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో పురపాలక సంఘం కార్యాలయం ముందు గృహలక్ష్మి పథకం యొక్క తేదీని తొలగించాలని ధర్నా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ విచ్చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు మోసపూరితమైనటువంటి హామీలను ఇచ్చి ఒక్క హామీని కూడా నెరవేర్చకపోగా ప్రభుత్వానికి ఆదాయం వస్తున్నటువంటి ప్రజల ఆరోగ్యాలు కరాబవుతున్నటువంటి వైన్స్ టేండార్లకు 15 రోజుల సమయాన్ని ఇచ్చి పేద ప్రజలు నివసించుట కొరకు ఇల్లు కట్టుకోవాలంటే రెండు రోజుల సమయం ఇవ్వడం సిగ్గుచేటు అయిన విషయమని తక్షణమే గృహలక్ష్మి పథకం యొక్క తేదీని కనీసం 15 రోజులు పొడిగించాలని డిమాండ్ చేయడం జరిగింది.మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పాలనను కొనసాగిస్తూ వారి కుటుంబాలలో ఉద్యోగాలను నింపుకొని రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా ప్రజలకు అందించలేదని ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకపోతే రాబోవు ఎన్నికలలో ప్రజల అండదండలతో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు ఈరపాక నరసింహ వడిచర్ల లక్ష్మి కృష్ణ యాదవ్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మాజర్ పాష నగర్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ , మహమ్మద్ అమనతుల్ల సీనియర్ నాయకులు షరీఫ్ బెండ లాల్ రాజ్ బింగి నరేష్ దాసరి మధు గ్యాస్ చిన్న కాల్య నాగరాజ్ డాకూరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## తీజ్ పండుగ ఉత్సావాల్లో పాల్గొన్న బండారి



పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, ఆగస్టు 10: బంజారా సోదర సోదరీ మణులు జరుపుకునే తీజ్ పండుగ ఉత్సావాల్లో పాల్గొని తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి.కైలాసగిరి బంజారా అసోసియేషన్ మీర్ పేట్ కాలనీ సోదరుల ఆహ్వానం మేరకు తీజ్ పండుగ ఉత్సావాల్లో పాల్గొనగా బంజారా సోదర సోదరీ మణులు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి గారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతు సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆ భగవంతున్ని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి గుమ్మడి జంపాల్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్,రాందాస్,కాలనీ మాజీ ప్రెసిడెంట్ బాల రాజు,రామ కృష్ణ, విరవాత్ విద్యా నాయక్,తుక నాయక్,హేమ నాయక్, లింగా నాయక్, పవన్ కళ్యాణ్ నాయక్, శ్రీను నాయక్,గణేశ్ నాయక్,నవీన్ బంజారా సోదర సోదరీ మణులు పాల్గోన్నారు.

## డబిల్ పూర్ గ్రామంలో మేరా మట్టి మేరా దేశ్



**మేడ్చల్,** పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, ఆగస్టు 10:మండల పరిధిలోని డబిల్ పూర్ గ్రామంలో సర్పంచ్ గీత భాగ్యరెడ్డి ఆధ్వర్యంలో "మేరా మట్టి" "మేరా దేశ్" కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గీత భాగ్య రెడ్డి మాట్లాడుతూ మట్టిక నమాన్ వీరోన్ క వందన్ కార్యక్రమంలో భాగంగా డబిల్ పూర్ గ్రామంలో మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సంయుక్తంగా నిర్వహించే మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. చెట్లు ఉంటేనే పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని తెలిపారు. చెట్లు ఎక్కువగ ఉండడం వల్ల వాయు కాలుష్యం పెరగకుండా మానవ జీవకోటికి మేలు జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డబిల్ పూర్ గ్రామ ఉప సర్పంచ్ సత్యనారాయణ, నాయకులు భాగ్య రెడ్డి, తలారి అశోక్, వార్డు సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు తోనే భవిష్యత్ గ్యారంటీ .......

**సుంకర పావని తిరుమల కుమార్**



కాకినాడ పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, ఆగస్టు 10: తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన "మహిళా శక్తీ" తో భవిష్యత్తు గ్యారెంటీ పథకాల ప్రచారంలో భాగంగా కాకినాడ 45వ డివిజన్ నందు ఇంటింటికి కరపత్రాలు పంపిణి చేస్తూ సిలిండర్ల నమూనాలు ప్రదర్శిస్తూ వారికీ మహిళా శక్తీ పథకాలను మాజీ మేయర్%ఄ% కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ వివరించారు.సుంకర పావని ఈ సందర్భంగా మాట్లాడుతు మహాశక్తి పేరిట అనైక పథకాలు ప్రవేశపెట్టిన మహానుభావుడు చంద్రబాబు అని సుంకర పావని కొనియాడారు.మహిళల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన పథకాలని ఈవి అన్ని కుడా ప్రజలకి, మహిళలకి వివరిస్తున్నామని మరి ముఖ్యంగా చూసుకుంటే తల్లికీ వందనం అనే పథకం ద్వారా ప్రతి కుటుంబంలో ప్రతి బిడ్డకు రూ15,000 చప్పున లబ్ది పొందుతారని,మహాశక్తి కార్యక్రమానికి మహిళల నుండి విశేష స్పందన లభిస్తుందని, చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి గా మరల గెలిపించాలని ప్రతీ మహిళ కోరుకుంటున్నది,తెలుగుదేశం ప్రభుత్వం కోసం ప్రజలందరూ ఎదురు చూస్తున్నారని సుంకర పావని తిరుమల కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ముమ్మిడి త్రిమూర్తులు,ఇతంశెట్టి చిరంజీవి, చిత్తజల్లు సత్యవాణి, చింతలపూడి మంగ మరియు మహిళలు పాల్గున్నారు.

# ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన ఎస్పీ

### రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏ.ఆర్ కానిస్టేబుల్ మృతదేహాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ క్రియలు నిర్వహించాలని సూచన



**అనంతపురం** పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, ఆగస్టు 10: అనంతపురం శివార్లలో నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జిల్లా ఏ.ఆర్ కానిస్టేబుల్ యు.కిరణ్ కుమార్ ( ఏ.ఆర్ పి.సి 2492)మృతదేహాన్ని జిల్లా ఎస్పీ శ్రీ కె.శ్రీనివాసరావు సందర్శించారు. స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భర్తతో పాటు భార్య అనిత కూడా రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బెంగుళూరులోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఊహించని దుర్ఘటన అని... యు.కిరణ్ కుమార్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ఎస్పీ పేర్కొన్నారు. మృత దేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ క్రియలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. జిల్లా ఎస్పీతో పాటు ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎ.హనుమంతు, ట్రాఫిక్ సి.ఐ వెంకటేష్ నాయక్, ఆర్ ఎస్ ఐ రాజశేఖర్ రెడ్డి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, తదితరులు పాల్గొన్నారు.



## కాకినాడ ఈఎస్ఐ ఆసుపత్రికి కార్పొరేషన్ ద్వారా వైద్యం సేవలు అందించేలా కేంద్రం ఆమోదం ఎంపీ వంగా గీతావిశ్వనాథ్..



**కాకినాడ,** పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, ఆగస్టు 10: కాకినాడలో నూట పదిహేను కోట్ల రూపాయలు తో ఈఎస్ఐ ఆసుపత్రి త్వరగా పూర్తి అవ్వబోతుంది.100 కోట్ల రూపాయల తో ప్రారంబమైన ఈఎస్ఐ హాస్పిటల్ ఆపరేషన్ థియేటర్ మరియు ఇతర సౌకర్యాలు కోసం అదనంగా 15కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయి. అదేవిధంగా సెప్టెంబర్ చివరకు కార్మికులకు వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరడం జరిగింది. ఆసుపత్రి లో వైద్యులు, ఇతర వైద్య సిబ్బంది, నియామకం కోసం మెడిసిన్స్, నిర్వహణ కోసం ఏ అంతరాయం లేకుండా నిరంతరంగా వైద్య సేవలు కార్మికులకు, కార్మిక కుటుంబాలకు అందేలా వుండేందుకు పూర్తి నిర్వహణ భాధ్యత ను "ఈఎస్ఐ కార్పోరేషన్ చేపట్టాలని కేంద్ర కార్మిక శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ ని మరియు డైరెక్టర్ జనరల్ ని కోరడం జరిగింది.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మరియు ఈఎస్ఐసి త్వరితగతిని జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలు వలన ఈఎస్ఐసి కి భాధ్యత ను ఇవ్వడానికి కేంద్రం ఆమోదం తెలిపింది తద్వారా కావలసిన సిబ్బంది, మందులు మరియు నిర్వహణ విధానం అమల్లోకి రావడానికి మార్గం సుగమం అవుతుంది. పూర్తి సహకారం అందించిన ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి , కేంద్ర మంత్రి భుపెంద్ర యాదవ్ కి కాకినాడ అర్బన్ శాసనసభ్యులు చంద్ర శేఖర్ రెడ్డీ మరియు ప్రోత్సహించిన కాకినాడ రూరల్ శాసన సభ్యులు కురసాల కన్నబాబు కేంద్ర,రాష్ట్ర కార్మిక శాఖ అధికారులకు ధన్య వాదములు ఎంపి ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా కాపు సంక్షేమ సేన ఆవిర్భావ దినోత్సవం



**అనంతపురం** పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, ఆగస్టు 10: కాపు సంక్షేమ సేన ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా.. కాపు సంక్షేమ సేన జిల్లా అధ్యక్షులు కాశెట్టి సంజీవ రాయుడు ఆధ్వర్యంలో గొటుకూరు వద్దనున్న ఆశ్రమంలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. కాపుల అభ్యున్నతికి, సంక్షేమం కోసం కాపు సంక్షేమ సేన ఎప్పుడూ ముందుంటుందని జిల్లా అధ్యక్షులు సంజీవరాయుడు పేర్కొన్నారు. అనంతరం ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కాపు సంక్షేమ సేన జాయింట్ సెక్రెటరీ పేరూరు శ్రీనివాసులు, ఉమ్మడి అనంతపురం జిల్లా కో ఆర్డినేటర్ గ్రందే దివాకర్, ప్రధాన కార్యదర్శి కార్యదర్శి తోట ప్రకాష్, ఉపాధ్యక్షులు కమటం వెంకటనారాయణ, అర్జా శ్రీనివాసరావు, కార్యదర్శి రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు దేవా ప్రశాంత్, రైతు విభాగం అధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, శింగనమల నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ చొప్పు చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మాట ఇచ్చిన తక్షణమే తన సొంత నిధులతో తాళ్ళకెర ప్రజల నీటి సమస్యను తీర్చిన:ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



**రాయదుర్గం** పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, ఆగస్టు 10: గుమ్మగట్ట మండలం తాళ్లకేర గ్రామంలో ఇటీవలే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వ విప్. రాయదుర్గం శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి కి స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సమస్యను రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి తన సొంత నిధులతో కొత్త పంప్ సెట్ ని మరియు దానికి సంబంధించిన అన్ని రకాల సదుపాయాలని ఏర్పాటు చేసి తాళ్ళకేర ప్రజల దాహార్తి తీర్చిన ప్రజలమనిషి ప్రభుత్వవిప్పు కాపు రామచంద్రారెడ్డి కి ఆ గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు పల్లెకి రెడ్డి ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నులిపురుగుల నివారణ కార్యక్రమం



**గన్నవరం,** పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, ఆగస్టు 10: ఉంగుటూరు మండలం పెద అవుటపల్లి గ్రామములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల బాలికలకు ఆల్బెండజోల్ మాత్రలు ఎం.పి.డి.ఓ జి.ఎస్.వి శేషగిరిరావు దగ్గర ఉండి విద్యార్థులకు అందించారు. గ్రామ సర్పంచ్ బి. తిరుపతమ్మ, పి.హెచ్.సి వైద్యాధికారి, ఎ.ఎన్.ఎం లు ,ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు కలిసి ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎం.పి.డి.ఓ జి.ఎస్.వి శేషగిరిరావు మాట్లాడుతూ పిలల్లలో నులిపురుగులు ఉండడం వల్ల పిల్లల్లో రక్తహీనత, ఆకలి మందగించడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కలిగి ఎదుగుదల జరగదని దీన్ని నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పక వేసుకోవాలి తెలియజేశారు.

## నులి పురుగుల నివారణతోనే ఆరోగ్యం సాధ్యం



**బొండపల్లి,** పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, ఆగస్టు 10: బొండపల్లి మండలం దేవుపల్లి గ్రామంలో నులిపురుగుల నివారణతోనే ఆరోగ్యం సాధ్యపడుతుందని బొండపల్లి ఎంపీపీ చల్లంనాయుడు, జడ్పిటిసి సూర్యప్రకాష్ రావులు అన్నారు. గురువారం నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని బొండపల్లి మండలంలోని దేవుపల్లి గ్రామంలో గల కేజీబీవీ పాఠశాలలో బాలికలకు భోజనం అనంతరం మాత్రలు వేశారు. కార్యక్రమంలో దేవుపల్లి పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ రాజస్థాన్ వాళ్ళు స్టోన్ పనులు నిర్వహించ కూడదు

### శ్రీ లక్ష్మి నర్సింహా స్టోన్ వర్కర్స్ యూనియన్ డిమాండ్



**యాదాద్రి భువనగిరి జిల్లా** పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, ఆగస్టు 10: :భువనగిరి పట్టణంలో శ్రీ లక్ష్మి నర్సింహా స్టోన్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ యొక్క సమావేశం లో స్టోన్ వర్కర్స్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బానోత్ శివ నాయక్ పాల్గొని మీడియా సమావేశం లో పాల్గొని మాట్లాడారు.. ముఖ్యంగా రాజస్థాన్ యూపీ బీహార్.రాష్ట్రాలకు చెందిన వర్కర్స్ అతి తక్కువ ధరలకు పనులు చేస్తున్నారని దానితో మాకు పనులు లభించక ధరలు గిట్టుబాటు కాక సతమత వుతున్నామని దానితో మా కుటుంబాలు గడవడం కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేసారు.ఇంటి యాజమాన్యాలు మాకు గిట్టు బాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేసారు.పెంచిన ధరలను ఆగస్ట్ 15వ తేది నుండి అమలులోకి వస్తాయని దీనికి ఇంటి యాజ మాన్యాలు పూర్తిగా సహకరించాలని కోరారు.గత వారం రోజుల నుండి గిట్టు బాటు ధరలు లేక పనులు బంద్ చేసి సమ్మె చేయడం జరిగిందని అన్నారు.గురువారం సీఐటీయూ అనుబంధ సంఘం స్టోన్ వర్కర్స్ సంఘం సమావేశం లో కొన్ని తీర్మాణాలు చేయడం జరిగిందని అన్నారు.రాజస్థాన్ యూపీ బీహార్ వాళ్ళు భువనగిరి జిల్లా లో పని చేయకూడదు.ఒకవేళ సంఘం తీర్మానించిన దానికి వ్యతిరేకంగా ఎవరైనా వెళితే పని చేసిన వారికి 25.000 రూపాయలు జరిమానా విధించి శాశ్వతంగా పని చేయకుండా అడ్డుకుంటాం.ఇంటి యాజమాన్యాలు సంఘం లో యూనియన్ సభ్యత్వం కలిగి ఉన్నవారికే పనులు ఇవ్వాలి.మా సంఘం సభ్యులు చేసే పనులకు ఇంటి యాజమాన్యాలు గిట్టు బాటు ధర కల్పించాలి.రేపటి నుండి పనులు ప్రారంభిస్తాము.ఇప్పుడు నిర్ణయించిన ధరలు ఆగస్ట్ 15వ తారీకు నుండి అమలులోకి వస్తాయని తెలిపారు ఈసంఘం సమావేశం లో ఎండీ బాబు,బానోత్ హిరలాల్ ఎండీ అన్వర్,ఎండీ మస్తాన్, ఆవుల రాజు,గుగులోతు హిరలాల్,టి,నారాయణ సిహెచ్ యాదగిరి బి శ్రీనివాస్,బి రాజేందర్ భూక్యా సీను,సైదులు గుగులోతు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ గోల్డ్ అప్రైజర్ చేతివాటం




**పల్నాడు జిల్లా,** పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, ఆగస్టు 10: పల్నాడు జిల్లా, క్రోసూరు మండలం దోడ్లేరు చైతన్య గోదవరి గ్రామీణ బ్యాంక్ లో గోల్డ్ గోల్ మాల్...సుమారు గా 2 కోట్లు విలువ చేసే బంగారం కనపడని వైనం. బ్యాంక్ అప్రయిజర్ మీద అనుమానం.బ్యాంక్ వినియోగదారుల వస్తువులు మిస్ చేసిన అప్రయిజర్.బ్యాంకు లో సోదాలు చేస్తున్న చైతన్య బ్యాంక్ సెంట్రల్ అధికారులు.బ్యాంకు వద్ద లబో దిబో మంటున్న బాధితులు.. గోల్డ్ అప్రయిజర్ నాగర్జున కనిపించడం లేదు.